కథావేదిక

# అనాదిగా ఆడది

– ఇమంది రామారావు

ఉరుములు మెరుపులూ లేకుండా వచ్చిన ఈ జడివానని ఏమని అర్థం చేసుకోవాలో కోమలికి తోచలేదు.

కోమల మౌనంగా తన గదిలోకి వెళ్ళిపోయింది. బుక్సు పెట్టేసి 'ది కలెక్షన్ ఆఫ్ వివేకానంద లెటర్సు' బుక్ తీసింది.

అవతల మీనాన్న నీ సమాధానం కోసం ఎదురుచూస్తుంటే మాటా పలుకూ లేకుండా నీమానాన నువ్వుంటే నీ మనసులో ఏవుందో మాకెలా అర్థమవుతుంది.'' పార్వతమ్మ గోముగా అడిగింది.

''నన్నేం చేయమంటావమ్మా?'' ఆ ప్రశ్న విసుక్కుని పలి

'హాయ్ సీబీ.. గుడ్ మార్నింగ్.''

''మార్నింగ్...''

మీరు చాలా అందంగా వుంటారు!''

''అందుకే సీబీ (కాలేజీ బ్యూటీ) అన్నారు.''

''మీకళ్ళు చాలా బావుంటాయి!''

''సోవాట్?''

''మీ ఒళ్ళు చాలా బావుంటుంది.''

''ఆహా!''

''మీ ...ళ్ళు చాలా చాలా బావుంటాయి. పచ్చిగా అన్నాడు.

అంతే చెంప ఛెళ్‌మనిపించింది కోమలి.

కోమలి కాలేజీ బ్యూటీ మాత్రమే కాదు. ఆటల్లోనూ పాటల్లోను, చదువులోనూ ఫస్టే. కోమలిని చూసిన ప్రతి ఒక్కరూ సినిమాల్లో నటించమని ఎంకరేజ్ చేస్తారు. కోమలి బ్యాక్‌గ్రౌండ్ చాలా పూర్. అలాగని తెలుగు సినిమాల్లో వున్న ట్రాజెడీ ఏం లేదు. అందరికీ కాళ్ళూ చేతులూ బాగానే వున్నాయి. కాని ఆర్థికంగా చాలా వెనకబడి వుండటం, వున్న ఇల్లుని అమ్మేసి వచ్చిన నాలుగు లక్షలు బ్యాంకులో వేసుకొని, అందులో సగం ఈమధ్యనే డ్రా చేసి అబ్బాయిని ఇంజనీరింగ్ చదివించడంకోసం కేటాయించారు. మిగిలిన రెండు లక్షల మీద వచ్చిన వడ్డీతో కుటుంబంలో ముగ్గురూ వున్నదాంతోనే సర్దుకుపోతున్నారు.


అందుకే కోమలి రిజర్వ్‌డుగా వుంటుంది. తను తన చదువు. తల్లిదండ్రులపట్ల తన బాధ్యత అంతవరకే.

అయితే కాలేజీ బ్యూటీ కోమలిని అయ్ లవ్ యు అనినివారెవరూ లేరు. కోమలి చేత చెంపదెబ్బ తిననివారూ అంతకంటే లేరు. చంద్రం కాలేజీలో కొత్తగా చేరాడు. స్వతహాగా అందగాడైన చంద్రం చదువులోనూ ఇంటిలిజెంట్ అని పేరు తెచ్చుకోడానికి ఎంతోకాలం పట్టలేదు. చంద్రం కోమలిని అలా వర్ణిస్తూ పొగుడుతూ వుంటే ఎంజాయ్ చేస్తుందనుకున్నాడుగాని, ఇలా చెంపదెబ్బ కొడుతుందనుకోలేదు. కొట్టిందానికన్నా అలా కొట్టడం అందరూ చూశారన్నది మరీ బాధగా వుంది.

''యూ...'' అంటూ పల్లు బిగించి కళ్ళురుముతూ చూశాడు చంద్రం.

''ఛీపో'' అంది తేలిగ్గా. నీలాంటి పోకిరివెధవల్ని ఎందర్నో చూశానన్న ఎక్స్‌ప్రెషన్ కోమలి కళ్ళల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

• • •



''అమ్మా కోమలీ! నువ్వు చాలా అదృష్టవంతురాలివమ్మా!'' అన్నాడు ఆనందయ్య కూతుర్ని ఆప్యాయంగా చూస్తూ.

''ఏవిటినాన్నా, ఏవయ్యిందిప్పుడు!''

''నీకు మంచి సంబంధం వచ్చింది. సుందరయ్యని నా చిన్ననాటి స్నేహితుడు తెగ సంపాదించేశాడు. లక్షలు.. కోట్లలో వున్నా వుండొచ్చేమో. వాడొచ్చాడు. నీ ఫోటో చూశాడు. మారు మాట్లాడకుండా నిన్ను తన కోడలిగా చేసుకుంటానని చేప్పేడు. ఎగ్జయిట్ అయిపోతూ చెప్పేడు ఆనందయ్య.

కింది.

''నువ్వెంత చదువుకున్నా, ఏ ఉద్యోగం వెలగబెట్టినా ఏదో ఒకరోజు పెళ్ళిచేసుకొని తీరవల్సిందేకదా. మంచి సంబంధం, డబ్బున్న కుటుంబం. అన్ని వసతులూ వున్నాయి. నిజానికి నక్కకీ నాగలోకానికి వున్నంత వ్యత్యాసం వుంది మనకీ వారికీ. అయినా సుందరయ్యగారు మీ నాన్నగారి చిన్ననాటి స్నేహితులు గనుక ఆ ప్రేమాభిమానాల్ని ఇలా బంధుత్వ రూపంలో చూపిస్తున్నారు.''

''ఇలాంటి ఆబ్లిగేషను బంధుత్వాలు మనకెందుకమ్మా?''

''ఇందులో ఆబ్లిగేషనేవుందమ్మా. రేపు మనం పెళ్ళిచేసుకున్నా అవతల ఫేమిలీ బ్యాక్‌గ్రవుండు చూసుకోమా. ఈరోజుల్లో ఫేమిలీ బ్యాక్‌గ్రవుండ్ చూసుకోకపోతే ఎలా? పోనీ, నువ్వెవర్నయినా ప్రేమించావా?''

''ప్రేమా! నేనా! ఈప్రశ్న నన్నా అడుగుతున్నావు. ఏమ్మా, కోమలి ప్రేమిస్తుందని, ఇలాంటి వాటికి విలువిస్తుందని నమ్ముతున్నావా?'' కూతురి ప్రశ్న తల్లి గుండెల్ని తొలిచేసింది.

''మరి?''

''షడన్‌గా పెళ్ళంటే ఆలోచించుకోలేకపోతున్నాను. డబ్బున్న సంబంధం అంటున్నావు. డబ్బున్న కుర్రకారు మనస్తత్వం నిలకడగా వుండదు. వెర్రితలలు వేస్తుంది. మారుతున్న కాలంతో బాటూ మనమూ మారాలి నేను బాగా చదువుకొని, నా కాళ్ళమీద నేను నిలబడి నేను ఒంటరిగా బ్రతగ్గలను అన్న నమ్మకం వచ్చిన తర్వాత పెళ్ళి గురించి ఆలోచించాలనుకున్నాను. ఇంత తొందరగా పెళ్ళి ప్రస్తావన మీరు తెస్తారనుకోలేదు.'' మనసులో మాట ప్రయత్నం మీద బయటికి చెప్పగలిగింది.

''నువ్వు చెప్పింది సెంటి పర్సంట్ నిజమే కోమలీ. కాని సుందరయ్య కుటుంబం, ఆయన స్థితిగతులు నాకు తెలుసు. ఒకడే కొడుకు. ముఖ్యంగా నిన్ను ఫోటోలో చూసి లక్ష్మిదేవిలా వున్నావు అని తెగ మెచ్చుకున్నాడు. ముహూర్తాలు కూడా నిర్ణయించేశాడు. అంత ఎగ్జయిటయిపోయాడు. అబ్బాయి కూడా అందంగా వున్నాడు. మేం చూశాం. లక్షణంగా వున్నాడు. ఇప్పటి కుర్రకారులో వుండే పైత్యాలు ఏవీ కనపడ్లేదు. అబ్బాయి క్కూడా నువు బాగా నచ్చావుట. అదే ఫోటో చూశాక చెప్పిన మాట- నువ్వు అబ్బాయిని చూస్తానంటే ఒకసారి మనం వెళదాం.'' అన్నాడు ఆనందయ్య.

తండ్రికి కూతురంటే ప్రాణం.

తండ్రి మాటంటే కూతురికి వేదం.

''వొద్దునాన్నా. నేను మీరు చెప్పింది ఏది కానన్నాను? ఇంతవరకు మీకిష్టంలేని పని నేనేదన్నా చేశానా నాన్నా?'' అడిగింది ఆప్యాయంగా.

అలా అడిగినపుడు ఆనందయ్య కళ్ళల్లో గర్వంగా కన్నీళ్ళు సుళ్ళు తిరిగాయి. కూతుర్ని తల నిమురుతూ గుండెకేసి హత్తుకున్నాడు.



• • •

రంగ రంగ వైభవంగా పెళ్ళి జరిగిపోయింది.

పెళ్ళిపీటల మీద తెలుసుకుంది తను పెళ్ళాడబోతున్న సూర్యం, తన కాలేజీ మేట్ చంద్రం ఒకరేనని. ఆరోజు అందరి ముందు పైత్యం వెలగక్కిన చంద్రం తను కొట్టిన చెంపదెబ్బకు ప్రతిగా చావుదెబ్బ కొడతాడనుకోలేదు. పెళ్ళిపీటల మీద 'నో' అంటే తన తండ్రి దక్కడు. తల్లి తమాయించుకోలేదు.

జీవితంలో ఊహించని మజిలీలు ఎదురయినపుడే నిజమయిన నిజమయిన జీవితం విలువ తెలిసేది. ఆ అనుభవాలూ... అనుభూతులు మిగుల్తాయి.

ఫస్ట్‌నైట్- భారీగా ఎరేంజ్ చేస్తున్నారు.

తన శరీరం మీద త్రేళ్ళు జెర్రెలూ పాకుతున్నట్లుంది. తన తండ్రి తల్లి ఆనందంతో తబ్బిబ్బయిపోతున్నారు. సుందరంగారు కూడా కోడలిపిల్లలో కనిపించిన లక్ష్మీకళను పదుగురికీ పదే పదే చెబుతూ మురిసిపోతున్నాడు.

పందిరి మంచాలూ.. పట్టుపరుపులూ- మల్లెల పరదాలూ ఎవరి సరదాలారివి. సుందరయ్యగారి స్టేటస్‌కి తగ్గట్టు ఎరేంజ్‌మెంట్సు జరుగుతున్నాయి.

కోమలిని అందంగా అలంకరించారు. గదిలోకి అడుగుపెడుతుండగా బయటి నుంచి తలుపులు మూసి గడియవేశారు.

ఎదురుగా చంద్రం.

కోమలిని ఆహ్వానిస్తున్న కళ్ళతో చూశాడు.

కోమలి చంద్రం దగ్గరకు వచ్చింది. ఎంత దాచుకోవాలనుకున్న లోలోపల క్షణక్షణానికి పెరుగుతున్న భయం దాగటంలేదు.

''హాయ్... కాలేజీ బ్యూటీ. గుడ్‌మానింగ్.''

''...'' చెంప చెళ్‌మన్నట్లు ఫీలయ్యింది కోమలి.

''మీరు చాలా అందంగా వుంటారు.'' పాత కేసెట్ రివైండ్ చేశాడు.

''...''

''మీ కళ్ళు చాలా బావుంటాయి!'' అదేమాట.

''...''

''మీ ...ళ్ళు చాలా బావుంటాయి!'' అన్నాడు. అంతే! కోమలి చెంప ఛెళ్‌మనిపించింది. అదే దెబ్బ. కోమలి కళ్ళల్లో అదే ఎక్స్‌ప్రెషన్.


షాక్ తిన్నాడు చంద్రం.

''వాటీజ్ దిస్?'' అన్నాడు.

''దిసీజ్ సెల్ఫ్‌రెస్పెక్ట్!'' అంది.

''భర్త మీద ఇలా చెయ్యి చేసుకోవడం... టూమచ్. అయ్‌కాంట్ స్పేర్!''

## బుద్ధొచ్చిన హీరో



''సినిమా తియ్యట మంటే అదేంతపని చేతిలో డబ్బు లుండి, నాలాంటి 'మంచి హీరో', కాల్షీట్స్ సంపాదిం చేస్తే నిర్మా తకు లాభాలే, లాభాలు అనుకునే వాడిని. కాని సినిమా తియ్యడం వెనుక ఎన్ని కష్టనష్టాలు న్నాయో నాకిప్పుడే తెలిసింది. నాలాంటి హీరోనే సినిమా తీసి దాన్ని గొప్పగా ప్రమోట్ చేసినా చేతులు కాలాయంటే, పాపం... నిర్మాతలు... వాళ్ళను తలచుకుంటే బాధగా ఉంది...'' ఈ మాటలు చెప్పింది ఎవరనుకుంటున్నారు? తలబి రుసు హీరోగా పేరు తెచ్చుకున్న గడ్డం చక్రవర్తి. పాపం! అతడికి ఇన్నాళ్ళకు నిర్మాతల కష్టనష్టాలు తెలిసి వచ్చాయి కాబోలు. మరి మన హీరోగారికి నిర్మాతల కష్టనష్టాలు తెలియడానికి కారణం ఏమిటి? అని విచారిస్తే, అతడు సినిమాల్లో సంపా దించినదంతా రెండు సినిమాలు తీసి పోగొట్టుకు న్నాడనీ, దానికి తగినట్టే అతడి మేనేజర్ కొంత మోసం చేసాడని... డబ్బుపోయి అప్పులు మొద లుకావడంతో అతడికి లోకం తెలిసి వచ్చిందని సినీ వర్గాల భోగట్టా... మనిషి మారాలంటే అను భవం కావాలి. మొత్తంమీద హీరోకి బుద్ధొచ్చింది.

- జె.వి.బాబు

అన్నాడు కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ.

''భార్య అంగాంగాల్నీ వర్ణించడం అయ్‌కాంట్ స్పేర్!'' అంది.

''నీ పొగరు తగ్గలేదన్నమాట.''

''రక్తంలో వున్నది. బతికున్నంతకాలం తగ్గదు.''

''బలవంతంగా తగ్గిస్తే!''

''అది మీ భ్రమ.''

''నిన్ను పెళ్ళి చేసుకుంది ఎందుకో తెలుసా?''

''శిక్ష వేయడానికి.''

''తెలుసుగా- బుద్ధిగా నడచుకో!''

''నా బుద్ధి వక్రించదు.''

''యూ...'' అంటూ చెయ్యి ఎత్తబోయాడు. గాల్లోకి లేచిన ఆ చెయ్యిని అలాగే పట్టుకుంది.

''ఇది సినిమా అనుకుంటున్నావా విజయశాంతిలా తిరగబడ్డానికి. జీవితం. గుర్తుంచుకో. నేను తలచు కుంటే నువు జీవితమంతా కుళ్ళి కుళ్ళి ఏడ్చేలా చేయ గలను.

కోమలి బాధగా నవ్వింది.

''ఏవిటా ఎక్స్‌ప్రెషను. పరమ దరిద్రంగా.'' అస హ్యంగా ముఖంపెట్టి అడిగాడు.

''దరిద్రుల కళ్ళకు అన్నీ దరిద్రంగానే కనిపిస్తాయి. చూడు మిస్టర్ చంద్రా! పీటల మీద నిన్ను చూసినపుడే అనుకున్నాను. నువ్వు కుట్రపన్ని నా జీవితం సర్వనా శనం చెయ్యడానికే పెళ్ళి చేసుకున్నావని. నీలో శాడిస్టు ఎంత వీరవిహారం చేసినా చలించను. మైండిట్!'' అంటూ బయటికి నడిచింది.

''ఆగు!'' అరిచాడు.

''ఈ నాలుగ్గోడల మధ్య జరిగింది ఇక్కడే వుండి పోనీ. బయటకు తెలిసిందో...''

''అసహ్యంగా ఆలోచించకు. నాకలాంటి నేలబారు ఆలోచనలు లేవు. రావు.'' అంటూ బయటికి వెళ్ళింది కోమలి.


కోమలి అలా బయటికి రావడం చూసి పార్వతమ్మ షాక్ తింది.

''ఏమ్మా, ఏం కావాలమ్మా. ఎందుకొచ్చేశావ్?''

''త్రీ డేస్ గ్యాప్ మమ్మీ!'' అంది చెవిలో నెమ్మదిగా.

స్థాణువులా వుండిపోయింది పార్వతమ్మ.

''అదేంటే అమ్మా. జీవితంలో ప్రతి స్త్రీకి అత్యంత పవిత్రమైన రోజుయిదే. ఎంతో వేడుకగా జరగవ లసిన ఈ కార్యక్రమం ఎందుకలా అయ్యింది. మనం ఏం పాపం చేసాం. ఈ విషయం మీ అత్తామామలకు తెలిస్తే వూరుకుంటారా?''




''ఎందుకమ్మా నువ్వు వూరికే ఏవేవో ఆలోచిం చ ఎ కుం టా వ్ . యిందులో బాధపడవ లసిందేముంది. ప్రతి స్త్రీ జీవితంలో తప్పనిసరిగా తారసపడేది'' తల్లిని సము దాయించింది కోమలి.

ఆనందయ్యకి పార్వతి నచ్చజెప్పింది. సుందరంకి తన భార్య చెప్పింది. అందరిలోనూ ఏదో నిరాశ- ఏదో నిస్పృహ. బయటికి చెప్పుకోలేని వెలితి. ఇల్లంతా భూకంపం వచ్చినట్లు ఫీలవుతారనుకున్న చంద్రం ఆశ లన్నీ అడియాశలే అయ్యాయి. తప్పనిసరి పరిస్థి తిలో... అంతా లోలోపలే బాధని అణగదొక్కుకు న్నారు.

• • •

''ఏం చెప్పి మానేజ్ చేశావోగాని మొత్తానికి అందరి నోళ్ళూ మూయించావ్.'' ఓపెన్ టెర్రస్ మీద కురులా రబోసుకుంటున్న కోమలి దగ్గరికి వస్తూ అన్నాడు సూర్యచంద్ర.

కోమలి అదోలా నవ్వింది.

ఆ నవ్వులోంచి సూటిగా గునపం తన గుండెల్లోకి దూసుకుపోయినట్లనిపించింది.

''డామిట్. ఏం చూసుకునే నీకింత పొగరు. ఆరోజు నన్ను నలుగురిలో చెంపదెబ్బ కొట్టావు. నిన్ను...''

''చావుదెబ్బ కొట్టాలి. అది మీ లక్ష్యం.'' నిట్టూ ర్చింది కోమలి.

''ఛాలెంజ్- ఈరోజు ఈరోజు రాత్రికే నీ పొగరుకి చర మగీతం పాడతాను. చూస్తావా?'' అన్నాడు ఉక్రో షంగా.

''బెస్టాఫ్ లక్.'' అంది నెమ్మదిగా వ్యంగ్య ధోరణిలో.

కళ్ళతోనే మింగేసేలా చూస్తూ ఏదో అనబోయి అక్క డ్నించి కోపంగా కదిలాడు సూర్యచంద్ర.

కోమలి ఆలోచనలో పడింది. కోమలి తల్లి పార్వతి కోమలిని వెదుక్కొంటూ టెర్రస్ మీదకు వచ్చింది.

''ఇక్కడేం చేస్తున్నావమ్మా.''

'భవిష్యత్తులోకి చూస్తున్నానమ్మా.'' అంది కోమలి.

''అదేవిటే- భవిష్యత్తులోకి చూడటమేంటీ!'' కంగా రుపడింది.

''అదేనమ్మా, అనూహ్యంగా పెళ్ళయింది కదా. శోభనం కూడా అవుతుంది. పిల్లలు పుడతారు. వాళ్ళు పెరుగుతారు. మళ్ళీ వాళ్ళకి పిల్లలు పుడతారు. అలా... మనిషి జీవితానికి అర్థం పెళ్ళి. పిల్లలు.. సంపాదన. ఇంతేనా? యింకేవయినా వుందా? అని ఆలోచిస్తున్నానమ్మా. తప్పంటావా?'' గోముగా అడి గింది కోమలి.

అమాట పార్వతమ్మకి ఎక్కడో గుచ్చుకుంది.

''నువ్వేదో మనసులో పెట్టుకొని మాట్లాడుతున్నావు. అబ్బాయి నచ్చలేదు కదూ!'' సూటిగా అడిగింది పార్వతి.

''నచ్చినా నచ్చకపోయినా యిపుడు మనం చేయగలి గిందేముంటుందమ్మా.'' విరాగినిలా నవ్వింది కోమలి.

''తల్లీ కూతుళ్ళూ కబుర్లు చెప్పుకోడానికి ఈ మేడ క్కటే దొరికిందా అవతల చెల్లెమ్మగారు నీ గురించి వెదు కుతున్నారు. నువ్వెళ్ళు!'' అన్నాడు ఆనందయ్య.

పార్వతి వెళ్ళింది.

''కోమలి! పెళ్ళిమాటెత్తినప్పటి నుంచీ అదోలా వున్నావు. అబ్బాయి నచ్చలేదా. చాలామంచి వాడంటున్నారంతా. పైగా సంపన్నులు. నువ్వు బలవంతంగా ముఖంలో కోపాన్ని పులుముకుంటున్నట్లు కనిపిస్తున్నావు. చూసేవాళ్ళేమనుకుంటారు చెప్పు!'' కూతుర్ని లాలనగా అడిగాడు.

''నాన్నా... ఎవరేమనుకున్నా జీవితం నాది. బాధ నాది. అనుభవం నాకే మిగుల్తుంది. అందుకే నన్ను గురించి నేనాలోచించకుండా ఎలా వుండగలను చెప్పండి? తండ్రి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగింది. ఆ కళ్ళల్లో కన్నీళ్ళు చిప్పిల్లాయి. కోమలి మారు మాట్లాడకుండా కిందికి దిగింది.

• • •

''చూశావా! ఈ కనిపిస్తున్న గార్డెనంతా నా ఫ్రెండ్‌దే. మంచి రసికుడు. యింకా పెళ్ళిచేసుకోలేదు. కేవలం వీకెండ్ ఎంజాయ్ చేయడం కోసమే ఈ గెస్ట్‌హవుస్‌ని కేటాయించాడు. మనమిప్పుడు ఆయన్ని కలవబోతున్నాం. నువ్వు ముఖం అలా మాడిపోయిన మసాలా గారెలా పెట్టకు. కొంచెం హ్యాపీమూడ్‌లో వున్నట్టు నటించు.'' చేత్తో కోమలి భుజం గుద్దాడు సూర్యం.

కోమలి సీరియస్‌గా చూసింది. ఆచూపు దడపుట్టించింది.

''చిరుతపులి కళ్ళు నువ్వూ పరమ దరిద్రంగా. నీచ నికృష్టంగా వున్నావు.'' అంటూ హాల్లోకి నడిచేడు. కోమలి భారంగా నిట్టూర్చింది.

''వెల్‌కమ్ సూర్యం. యు ఆర్ టెన్‌మినిట్స్ లేట్!'' అన్నాడు వాచీ చూసుకుంటూ మదన్.

''సారీ, టెన్ మినిట్స్ మాత్రమే కాదు లిటరల్లీ స్పీకింగ్ ఒక జీవితకాలం లేటు. మీట్ మై... కోమలి. తనని భార్యని సంభోదించడం యిష్టంలేక అలా పరిచయం చేశాడు.

''హలో... అంటూ చెయ్యి అందించాడు మదన్ షేక్ హాండిస్తూ.

''హలో అంది పెదవుల మీద నవ్వుని రంగరిస్తూ. మదన్‌తోబాటు సూర్యం కూడా డిసెపాయింట్ అయ్యాడు.

''సారీ! నేను మీపెళ్ళికి రావాలి. కాదు దగ్గరుండి జరిపించాలి. మీకు గ్రాండ్ పార్టీ ఇవ్వాలి. బట్ ఇవ్వేవీ చేయలేకపోయాను. చాలా ఇంపార్టెంట్ బిజినెస్ పని మీద సింగపూర్‌లో వుండిపోయాను. అయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ'' అన్నాడు మదన్ బాధ వ్యక్తం చేస్తూ.

కోమలి సమాధానంగా సన్నగా నవ్వి వూరుకొంది.

''సో... వాట్ డుయూ వాంట్. ఏం తీసుకుంటారు. కూల్‌డ్రింక్స్, హాట్ డ్రింక్స్. అఫ్‌కోర్స్, మావాడు హాట్ తప్ప కూల్ ముట్టడు. నాన్‌వెజ్ మా కుక్ చాలా బాగా చేస్తాడు. ఒకసారి తింటే మీరు జీవితంలో మరిచిపోలేరు. ఈ చల్లని సాయంత్రం మీలాంటి అందమయిన కంపెనీతో స్పెండ్ చేయడం చాలా హాపీగా వుంది.''

''అరెయ్ మదన్ మాటల్తో కాలయాపన చెయ్యకు. కోమలి హాట్‌డ్రింక్స్ తీసుకుంటుంది. నాన్‌వెజ్ యిష్టంగా తింటుంది. అఫ్‌కోర్స్ కోమలి చాలా చాలా కల్చర్డ్ లేడీ. మొగుడి మాట జవదాటదు. ఎవరూ... ఆ.. సుమతి సుమతి ఆర్ అనసూయ. నేను పురాణాల్లో పూర్. ఆవిడగారేం చేశారు. మొగుడు కోసం ఓ వేశ్యని తీసుకొచ్చి అతగాడి పక్కలో పడుకోబెట్టింది. అలాగే కోమలి కూడా మొగుడుకోసం ఏమైనా చేస్తుంది. యూ మేకిట్ యాజ్ గ్రాంటెడ్.'' అన్నాడు సిగరెట్ వెలిగించి నవ్వుతున్న పెదవుల్లోంచి పొగలుగ్రక్కుతూ.

కోమలి కోరగా చూసింది.

మదన్ కోమలి కళ్ళల్లోకి చూశాడు. అతగాడి కళ్ళల్లో వింత ఎరుపు చోటుచేసుకుంది.

గెస్ట్‌హవుస్‌లో సర్వెంట్ లిక్కర్ మూడు గ్లాసుల్లో పోశాడు. మదన్ టాయ్‌లెట్‌కెళ్ళాడు.

''మీరు నామీద పగతీర్చుకుంటున్నారని తెలుసు. కాని మరీ ఇంత దిగజారిపోయి... శాడిస్ట్‌లా బిహేవ్ చేయవలసిన అవసరం లేదు. ప్లీజ్. నేను ప్రాధేయపడి అడుగుతున్నాను. యింటికి వెళ్ళిపోదాం పదండి. దయచేసి అల్లరి చెయ్యకండి.'' అభ్యర్థనగా అడిగింది కోమలి.

''వెల్‌డన్ కోమలీ. నువ్వు మంచి నటివి కూడా. హీరోయిన్‌గా యాక్ట్‌చెయ్యొచ్చు. నథింగ్ డూయింగ్. నువ్వు బుద్ధిమంతురాలివి. పైగా పవిత్రమైన హిందూ స్త్రీవి. భర్త మాటకి విలువనివ్వడం నీ కనీస ధర్మం. అదిగో మదన్ వస్తున్నట్లున్నాడు కీప్ క్వయిట్.'' అన్నాడు నెమ్మదిగా. కోమలి ప్రయత్నం మీద పెదవులు బిగించి బాధని లోలోపలే అణచుకుంది.

''సారీ... ఓ.కె. లెటజ్‌సే ఛీర్స్ ఫర్‌ది హెల్త్, వెల్త్ అండ్ ప్రాస్పరిటీ ఆఫ్ దిస్ న్యూలీ వెడ్డెడ్ కపుల్.'' అన్నాడు మదన్ గ్లాసు పైకెత్తుతూ. తప్పనిసరి పరిస్థితిలో కోమలి గ్లాసు తీసుకుంది.

సూర్యం కళ్ళు ఆనందంతో మెరిశాయి.

''ఛీర్స్!'' అన్నారు సూర్యం, మదన్.

కోమలి మొట్టమొదటిసారిగా లిక్కర్ టేస్ట్ చెయ్యడం ప్రాణాంతకం అయ్యింది. గొంతు మండింది. గుండె మండింది. అణువణువూ దహించుకుపోతుంది. ఆపాదమస్తకం కాలిపోతుందితను.

''మావాడి టేస్ట్‌ని అభినందించకుండా వుండలేను. యూ ఆర్ సో బ్యూటీపుల్.'' అన్నాడు మదన్ మరోసారి మెచ్చుకుంటూ.

కోమలి ప్రయత్నం మీద గుటకవేసింది.

''ఫ్రెష్ ప్రాన్స్ మీకోసం స్పెషల్‌గా చేయించాను. తీసుకోండి. మదన్ డిష్ ముందుకి తోశాడు.

కోమలి సున్నితంగా తిరస్కరించింది.

క్షణాల్లో గ్లాసు ఖాళీ చేసింది.

''అరే.. బాప్ వాటీజ్. నువ్వు లిమ్కా కోకాకోలా

## దొంగతనం

''ఇంత పెద్ద దొంగతనం నువ్వొక్కడివే చేశావా'' జడ్జిగారు ప్రశ్నించాడు ముద్దాయిని.

''దానికి మనుషులు పెట్టుకొనే స్థాయికి వృత్తిలో నేను ఎదగలేదు స్వామి.'' అన్నాడు ముద్దాయి.

- పి.వి. భైరవన్ (రాజంపేట)

## తలకి

''భోజనం ఎంతండీ'' అడిగాడు శరభయ్య.

''తలకి పదునైదు రూపాయలు'' అన్నాడు మేనేజర్.

''తల అంతకీ అవసరం లేదు నోటికి ఎంత పుచ్చుకుంటారు?''

## బహుమతి

''నిన్న జరిగిన కుస్తీ పోటీలో బహుమతి ఎవరికి వచ్చింది'' అడిగాడు విశ్వనాథ్.

''రిఫరీకి'' చెప్పాడు మధు.

''అదేం.''

''ఆయనకే ఎక్కువ దెబ్బలు తగిలాయి మరి.''

- పట్నం శేషంశెట్టి (నంద్యాల)


## ఒప్పుకుంటే!

పార్కులో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు రాజు, లత.

లత, రాజుతో అంది ''మన పెళ్ళి ఎప్పుడు చేసుకుందాం?''

''ఇంతకు ముందు వాణీ కూడా ఇలాగే అడిగింది. కానీ మా ఆవిడ ఒప్పుకోదని ఆమెని కూడా పెళ్ళి చేసుకోలేదు.'' నాలిక్కరుచుకున్నాడు రాజు.

- దాసరి ప్రసన్నకుమార్ (ముమ్మిడివరం)



తాగేసినట్టు గడగడా తాగెయ్యకూడదు. సిప్ చేస్తూ తాగాలి. కంపెనీ ఇస్తూ ఎంజాయ్ చేస్తూ తాగాలి. ఓ.కె!'' అంటూనే మరో రౌండ్ పోశాడు.

''సూర్యం స్లో.. స్లో. కొంచెం టైమివ్వు.'' అన్నాడు మదన్.

''నో ప్రోబ్లెమ్. షి ఈజ్ ఎ రాక్స్టడీ లేడీ. డోంట్‌వర్రీ'' అన్నాడు సూర్యం.

కోమలి మళ్ళీ గ్లాసు అందుకుంది. మంచినీళ్ళులా తాగేసింది. గొంతు మండింది. పెదవుల్ని గట్టిగా బిగించి కోపాన్ని కంట్రోల్ చేసుకుంటోంది.

మదన్ రెండో పెగ్ బిగించాడు. మదన్‌తోబాటు సూర్యం, కోమలి కూడా షేర్ చేసుకున్నారు. ఫుల్ బాటిలు అరగంటలో ఖాళీ అయిపోయింది. ఎవరికీ మాట సరిగ్గా రావడంలేదు. మాట్లాడలేని స్థితి.

కోమలికి భూమీ ఆకాశం గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. సూర్యం అప్పటికే రెండుసార్లు తూలిపడ్డాడు. మదన్ మాత్రం స్టడీగా వున్నాడు. సూర్యం మాటలు గాల్లో మిక్సయిపోతున్నాయి.

''మిస్టర్ మద..న్. యుకెన్ పోస్..సీడ్. అయ్..విల్ సీ..సీ.. యూ. టూ.. టూ మారో మానింగ్. ఓ.కె. హేవె గుడ్.. గుడ్.. డ్నే. బాయ్ బెటర్ హా..హాఫ్ హాఫ్ కాదు.. ఫుల్లే... ఫుల్లే!'' జోకేసినట్లు ఫీలయ్యాడు సూర్యం. ప్రయత్నం మీద బయటికి నడిచి బలవంతంగా తలుపులు గడియవేశాడు.

ఒక్కసారి గుండె ఆగినంత పనయింది కోమలికి. మదన్ కళ్ళలో రక్తం ఉరకలేస్తోంది.

• • •

'కోమలి'ని అందరూ ముద్దాయిని చూసినట్లు చూస్తున్నారు.

సూర్యం ఆకాశం తన మీద కుప్పకూలిపోయినట్లు ఫీలయ్యాడు. పార్వతమ్మ ఆనందయ్య తలెత్తుకోలేకపోయారు. సూర్యచంద్ర తల్లిదండ్రుల పరిస్థితీ అదే.

''ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించలేదు నాన్నా. మా ఫ్రెండ్ మదన్ సిరిసంపదలు చూసి క్షణంలో మనసు మార్చుకుంది. నేను మన లాయరు గార్ని కలుసుకుందామని, పదినిముషాల్లో వచ్చేస్తానని చెప్పి వెళ్లాను అంతే! తిరిగి వచ్చేసరికి తలుపులు మూసుకున్నాయి. గంట, రెండు గంటలు, తెల్లార్లు వెయిట్ చేశా. తలుపులు బాదా. అరచి మొత్తుకున్నా అయినా ఈ కాముకి గుండె కరగలేదు. వెంటిలేటర్ సందులోంచి చూశాను. మిగతా విషయాలు...'' అంటూ ఆగిపోయాడు సూర్యచంద్ర.

''వద్దురా. యిక చెప్పద్దు. జీవితంలో మొట్టమొదటి సారిగా నా అంచనా తారుమారయ్యింది.'' అన్నాడు సుందరయ్య.

ఆనందయ్య, పార్వతి ఇద్దరూ దాదాపు మతిభ్రమించినట్లు స్థాణువుల్లా అలా చూస్తూ వుండిపోయారు.

'కోమలి' స్తబ్ధతగా వుండిపోయింది.

''అమ్మా కోమలి... ఎందుకు చేశావీపని?'' అనడిగాడు సుందరయ్య.

కోమలి నెత్తిమీద పిగుడుపడ్డట్లయ్యింది. షాక్ తింది. అంతలోనే తేరుకొని బాధగా నవ్వేసింది.

ఆ నవ్వు సుందరయ్య కడుపుని దేవినట్లనిపించింది.

''ఎందుకు చేశావమ్మా!'' మళ్ళీ అదే ప్రశ్న వొణుకుతూ అడిగాడు సుందయ్య.

''ఒక అపరిచితుడైన వ్యక్తి దగ్గరికి అందునా సంపన్నుడి దగ్గరికి మీ అబ్బాయి తీసుకెళ్ళాడు. ఔనా?'' సూర్యని చూస్తూ అడిగింది.

ఔనన్నట్లు తలూపేడు సూర్య.

''పరిచయం గొప్పగా ముగిసింతర్వాత వెడ్డింగ్ పార్టీ అంటూ కాస్లీ లిక్కర్ ఆఫర్ చేసాడు. తన ఫ్రెండ్‌తో బాటు నాక్కూడా. ఔనా?''

మళ్ళీ తలూపేడు సూర్య. అవునూ.. కాదు... రెండు భావాలూ వున్నాయి.

''ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. అప్పటికే అందరం పీకలదాకా తాగున్నా... సారీ తాగబోయించాడు ఔనా!''

''ఇది కట్టుకథ. నేను అయిదు నిముషాల్లో వచ్చేశాను. వచ్చేసరికి తలుపులు మూసుకున్నాయి. ఇద్దరూ అర్ధనగ్నంగా!''

''కాదు నగ్నంగా.'' అరిచింది కోమలి. హాలంతా దద్దరిల్లిపోయింది.

''య్యస్... నగ్నంగా. నీలాంటి బాస్టర్డ్‌ని పెళ్ళాడిన ఏ ఆడదానికైనా ఈగతి తప్పదు. సారీ సుందరయ్య గారు, మీరు కూడా ఎందుకు చేశావమ్మా అన్నారు. ఎందుకు చెయ్యాలో చెప్పండి. నౌ కమింగ్ టు ది పాయింట్. ఇప్పుడు మీకూ నాకూ మధ్య బంధం ఇది. మంగళసూత్రం! ఈ మంగళసూత్రం... తెల్లతాడుకి పసుపు రాస్తే పసుపు తాడవుతుంది. పసుపు కొమ్ము కడితే సూత్రం అవుతుంది. మెడలో కడితే 'తాళి' అవుతుంది. విసిరికొడితే ఎగతాళి అవుతుంది.'' అంటూ తన మెళ్ళో 'తాళి'ని విసిరికొట్టింది.

ఊహించని పరిణామానికి అందరూ ఫ్రీజయిపోయారు. ఆనందయ్య పార్వతమ్మలు మాత్రం జీవశ్చవల్లా వున్నారు. తాము కన్న కలలన్నీ పేకమేడల్లా కూలిపోతున్నాయ్.

''మిస్టర్ చంద్రా, సూర్యా. నీకు రెండు పేర్లు, రెండు నాలుకలు. రెండు ఆలోచనలు. యు మే ప్లే విత్ యువర్ లైఫ్. బట్, డోంట్ ప్లే విత్ యువర్ వైఫ్! నువ్వు నీ జీవితంతో ఆడుకో. జీవిత భాగస్వామినితో ఆడుకోకు. ఇది గుర్తుంచుకో. కాదు గుండెల్లో వుంచుకో.'' అంది కోమలి వెర్రిగొంతుతో.

ఆ మాటలు అందరి చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయ్.

కోమలి కళ్ళల్లో నిప్పుల వాన కురుస్తోంది. ఆనందయ్య, పార్వతమ్మలు ప్రాణమున్న బొమ్మల్లా కదిలారు కోమలితోబాటు.

• • •

''స్కాండ్రల్ చంపేస్తాను యింకోమాటన్నావంటే- నువు శాడిస్టువని తెలుసు. మరీ ఇంత దిగజారిపోయి బిహేవ్ చేస్తావని తెలీదు. కోమలిని భార్యగా పొందటం నీ అదృష్టంరా. నువు చేసిందానికామె కాళ్ళమీద పడి క్షమాపణ చెప్పుకో.'' అన్నాడు మదన్ సీరియస్‌గా సూర్యచంద్ర కాలర్ గుంజుతూ.

సూర్యచంద్ర ప్రాణమున్న బొమ్మలా అయిపోయాడు మదన్ చేతిలో.

సుందరయ్య మళ్ళీ డైలమాలో పడ్డాడు.

''బాబూ! అసలేం జరిగింది. ఏది నిజం?'' ప్రాధేయపడుతూ అడిగాడు సుందరయ్య.

''మీ కోడలు కోమలి అగ్నిపునీత- అన్నది నిజం. మీ కొడుకు సూర్యచంద్ర పగ ప్రతీకారంతో పతనమయిన పశువు అన్నది నిజం. వాడి పగ తీర్చుకోడానికి ఘండునైన పాపానికి నన్ను పావులా ఉపయోగించుకున్నాడన్నది నిజం. జరిగిందానికి పశ్చాత్తాప్పడి వీడి తప్పు సరిదిద్దుకోకపోతే వీడి నిజస్వరూపం చట్టానికి చూపిస్తానన్నదీ నిజం!'' ఆవేశంగా జరిగిందంతా చెప్పేడు మదన్. సూర్యచంద్ర తల్లిదండ్రులు స్థాణువుల్లా వుండిపోయారు.

''ఓరి దరిద్రుడా, అందుకేనా ఏరి కోరి ఎంచుకొని మా పీకలమీద కూర్చుని పెళ్ళి చేసుకున్నావు. నా స్నేహితుడికి నా మొహం ఎలా చూపించను. కోమలి అభిమానవతి కాబట్టి నువ్వు కట్టిన తాళిని సున్నితంగా తిరస్కరించింది. జరిగింది పోలీస్టేషనుకి కంప్లెంట్ చేస్తే నువ్వూ నేనూ ఏమౌతాం? ఆలోచించావా?'' కొడుకు కళ్ళల్లోకి సూటిగా చూడ్డానికి అసహ్యించుకుంటూ అడిగేడు. సూర్యచంద్ర తలెత్తుకోలేకపోయాడు.

మదన్‌తో కోమలి ఇంటికి బయలుదేరాడు. మదన్ జరిగింది ఆనందయ్య, పార్వతమ్మలకు చెప్పేడు. కోమలి కాళ్ళమీద పడ్డాడు. ఏడ్చాడు. పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు.

కోమలి తల్లిదండ్రులు కూతురికి నచ్చజెప్పేరు. 'అగ్నిపునీత'గా తిరిగి అప్పగిస్తున్నట్లు ఫీలయ్యారు.

కోమలి సూర్యచంద్ర వెంట బయలుదేరింది.

సూర్యచంద్ర కట్టిన తాళిబొట్టు ఆమె మెడలో లేదు.

వున్నదల్లా నమ్మకమే! సూర్యచంద్ర ముందు నడుస్తున్నాడు. వెనుక కోమలి నడుస్తోంది.

మదన్ తృప్తిగా నిట్టూర్పు విడిచాడు.

అంతా కార్లో కూర్చున్నారు. కారు కదిలింది. వేగం పుంజుకుంది. సూర్యచంద్ర మస్తిష్కంలో యింకా వేగంగా ఆలోచనలు పరుగెడుతున్నై. ఈసారి కోమలిని తేరుకోలేని చావుదెబ్బ ఎలా కొట్టాలా అని.

కోమలి ''ఏమిటాలోచిస్తున్నారు?'' అంది తీయగా నవ్వి.

''నీ గురించే!'' అన్నాడు అప్రయత్నంగా.

''నా గురించా?''

''నిలువెత్తు వ్యక్తిత్వం గురించి... నీ సంస్కారం గురించి. హిమాలయాలంత ఉన్నతమైన నీ క్షమాగుణం గురించి'' అన్నాడు తీయగా.

''థాంక్యూ డియర్!'' అంది తృప్తిగా గుటకవేస్తూ.

అదే ఆడది,

అనాదిగా ఆడది!....

★